Coverage Report: TCS IT Wiz – Hyderabad Edition

**Publication:** Andhra Prabha
**Date:** 02/08/2014
**Edition:** Hyderabad
**Page No:** 7
**Headline:** TCS IT quiz winners

## టీసీఎస్ ఐటీ విజేతలుగా శ్రీచైతన్య విద్యార్థులు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** భారతదేశంలోనే పెద్ద అంతర్రాష్ట్ర పాఠశాలల ఐటి క్విజ్ కార్యక్రమం టీసీఎస్ ఐటి విజ్ 2014లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విజయం సాధించింది. ప్రాంతీయ ఫైనల్స్‌లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల, ఎస్ఆర్ నగర్ బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు సిద్ధార్ద్ బి రావు, ఉపమన్యు దత్తా విజయం సాధించారు. బేగంపేట, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ప్రణవ్ మిహిర్ కందాడ, అర్జున్ ఎస్ కల్లాపూర్‌లు ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు టీసిఎస్ వైస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, తెలంగాణ ప్రభుత్వ ఐటి శాఖ కార్యదర్శి హర్‌ప్రీత్ సింగ్‌ల చేతుల మీదుగా ఆపిల్ ఐ పాడ్‌లను బహుమతులుగా అందించారు.